Regd. No. H. NL. 18.

30th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం
విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 28-3-1980

రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
(ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద)
నెల్లూరు-3 ఫోన్ : 2017

అన్నిరకముల ఇనుపసామానులు, కమ్ములు, బండిపట్టాలు, ఆంగ్లేర్లు మరియు చీలలు, పైపులు, హాండ్ పంపులు, పారలు, పలుగులు వగైరాలకు విచ్చేయండి.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 13

శ్రీ వెంకటేశ్వర
ఫోటోస్టాట్
కాపీయింగ్ సెంటర్
స్టోనుహౌసుపేట - నెల్లూరు-2
జెరాక్స్ ఫోటో స్టాట్
డూప్లికేటింగ్
టైప్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోన్ నెం : 2180

అన్నిరకములైన డాక్యుమెంట్లు, మార్కుల జాబితాలు, డైరెక్టరీలు మొదలగునవి కాపీలు చేసి ఇవ్వబడును.

# చెన్నారెడ్డి పదవి ఊడగడం ఖాయమేనా?

డాక్టర్ చెన్నారెడ్డి భవిష్యత్తునుగూర్చిన ఊహాగానాలు, వదంతులతో హైదరాబాదులో రాజకీయ వాతావరణం గందరగోళమైపోయింది. ఎవరినోటవిన్నా చెన్నారెడ్డి పోవడం ఖాయమనేమాట వినబడుతున్నది. ఎప్పుడు, ఎట్లా అనే దానికి ఎవ్వరూ సమాధానం చెప్పగలిగినస్థితిలో లేరు.

ఒక్కటిమాత్రం వాస్తవం. చెన్నారెడ్డి నాయకుడుగా దిగిపోవడమంటూ జరిగితే, అది పాతకొత్త అసమ్మతి వాదులవల్ల మాత్రంకాదు. పిల్లికాపాలకు ఉట్లు తెగవు. అట్లనే అసమ్మతీయుల ప్రకటనలు, ప్రయత్నాలు చెన్నారెడ్డిని కదిలించలేవు. ఇందిరా గాంధీ తలచుకుంటేనే మార్పు జరుగుతుంది; లేకుంటేలేదు.

ఇందిరాగాంధీ వైఖరి ఏవిధంగావుంది అంటే చెప్పగలిగినవారెవరు? ఆమె అంతరంగంగా తన మనసును ఇతరులకు ఎరుకపరచే నాయకురాలుకాదు. కాని ఆమెతో నేరుగామాట్లాడే చనువు చొరవ కలిగినవారు ఢిల్లీకి పోతున్నారు; వస్తున్నారు. అందులో లేటెస్టు ఆరోగ్యమంత్రి శ్రీ మదన్‌మోహన్. ఆయన మొన్ననే ఢిల్లీనుండివచ్చారు. ఆయన ఏమికథవట్టుకొచ్చారో తెలియదు.

నాయకత్వం మార్పు కోరుతూంది
ఇందిరాగాంధీ కాదట - సంజయ్ అట!

★

అందరికీ ముఖ్యమంత్రిత్వంపైనే దృష్టి-
తెలంగాణా మంత్రుల్లో ప్రతిఒక్కరూ
ఆశగా ఉబలాట పడ్తున్నారు!

★

ఆంధ్ర ప్రాంతానికి చెందిన
వారిలోకూడా కొన్ని పెద్ద పేర్లే
వదంతులలో వినవస్తున్నాయి!

నాయకత్వంలో మార్పును ఇందిరా గాంధీ కోరుతున్నట్లు కనపడడం లేదని, సంజయ్‌గాంధీమాత్రం చెన్నారెడ్డికి వ్యతిరేకంగా వున్నాడని ఇక్కడ ఒక వదంతి వ్యాప్తిలోవుంది. దాని నిజానిజాలు ఢిల్లీ వర్గాలతో, ముఖ్యంగా ఆ నాయకులతో సంబంధం వున్నవారికి తెలియాలి. కాని చెన్నారెడ్డిగారు శాసనసభలో చేసిన ప్రకటన నాయకత్వపుమార్పు విషయంలో కొంత నిజం లేకపోలేదనడానికి సూచన అని కొందరి ఊహ. ఇందిరాగాంధీపట్ల ఆయన తన విధేయతను ప్రకటించడం పాఠకులకు తెలుసు. అట్లనే సంజయ్

మా హైదరాబాదు
విలేఖరి

గాంధీని రాష్ట్రి పర్యటనకు ఆహ్వానించడంలోనూ చెన్నారెడ్డిగారి జాగ్రత్త

—కొరకు 7 వ పేజీలో

B. A./B. Com.,
1980

In one Sitting (Direct Final)

Eligibility:- One must have Passed S. S. C. in 1976 or earlier.

we have 50 seats only

Last date for admissions 30-4-80

RAJU EVENING COLLEGE

In the premesis of

RAJU TUTORIALS

H. O. Near V. R. College NELLORE | Phone 1843 | B. O. Opp. Fish Market NELLORE.

సశాస్త్రీయ మరమ్మత్తు




వాహనాలకు డీసెల్‌పంపు, మనిషికి గుండె
ఇవి రెండూ చేసేపని ఒకటే.
దానిని చెక్‌చేసి, రిపేర్‌చేసేద
అత్యంత ఆధునికమైన
"ఎలక్ట్రానిక్ మైకోటెస్ట్‌బెంచ్"
దీనిని మా వర్క్‌షాప్‌లో పొందు పరిచాం
మైకోవారిచే శిక్షణపొందిన నిపుణులచే
మీ డీసెల్‌పంపులు, ఇన్జెక్టర్లు మైకోవారి జెన్యూన్
స్పేర్‌పార్ట్సుతోనే మైకోవారి ధరలతోనే సర్వీస్ చేయబడును.

మీరాకనాకాంక్షించు

ఎం. జి. బ్రదర్స్
ఫోన్సు: 306 & 1676
దర్గామిట్ట — నెల్లూరు

డీలర్లు : మాసీ ఫెర్గుసన్ ట్రాక్టర్లు, టాటా డీసెల్ వెహికల్స్
ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్స్, ఆంకో బ్యాటరీలు

# ఎవరు గుడ్డివాళ్లు?

హృదయమున్న ప్రతి ఒక్కరూ జాలిపడవలసిన తప్పని అంధులమీద చెయ్యిచేసుకోవడాన్ని ఏమనాలి? "అది పశుత్వమా, రాక్షసత్వమా? కాదు; వాటిని మించింది మరేదో! మాటకు అందని ఆ పైశాచికం, ఎవరో కాదు, మన పోలీసులు చేశారు. ఎక్కడో కాదు; మన దేశ రాజధానీనగరంలో, పార్లమెంటు భవన సమీపంలో చేశారు! ప్రధానిని కలుసుకొని తమ దైన్యస్థితిని చెప్పుకోడానికి, తమగోడు వెళ్ళబోసుకోడానికి వెళ్తున్న అంధులను పోలీసులు నిర్దాక్షిణ్యంగా, తరిమితరిమి కొట్టారు.

మరొక సంఘటన- గ్వాలియర్‌లో న్యాయవాదులపై పోలీసులు దౌర్జన్యం చేశారు. న్యాయవాదులనేకాదు; న్యాయమూర్తినికూడా కొట్టారట. ఎక్కడో కాదు; న్యాయస్థానంలోనే!

ఈ రెండు సంఘటనలు దేశంలో అలజడి రేకెత్తించాయి. ఈ దేశానికి బ్రిటిష్ సామ్రాజ్యం తన వారసత్వంగా యిచ్చిపోయిన పోలీస్ వ్యవస్థ ఎంత అమానుషంగా, ఎంత కిరాతకంగా, ఎంత వివేచనారహితంగా వ్యవహరిస్తున్నదీ ఈ సంఘటనలు వెల్లడి చేస్తున్నాయి. ఈ ముప్ఫయ్యేళ్ళలో దేశంలో ఎన్నో మార్పులు జరిగినా, అన్నిరంగాల్లో ఎంతో కొంత అభివృద్ధి జరిగినా; ఏ మార్పూ ఎరుగనిదీ, బ్రిటిష్ సామ్రాజ్యంనుండి యథాతథంగా మనం విగువలి చేసుకున్నదీ పోలీసు వ్యవస్థ. అందులో మౌలికమైన మార్పులు తీసుకరావాలనే ఆలోచన గానీ, మారుతున్న దేశకాల పరిస్థితుల కనుగుణంగా ఆ వ్యవస్థను రూపొందించాలనే ప్రయత్నంకానీ ఇంతదాకా జరగలేదు.

ప్రజలపట్ల పోలీసు వ్యవహరించే తీరులోనే లోపముంది. ప్రజల ధన మాన ప్రాణాలకు రక్షణ కల్పించవలసిన పోలీసు, తరచు ఆబాధ్యతను విస్మరించడమేకాక, అమాయకులైన ప్రజలకుకూడా హానికరంగా వ్యవహరించడం మామూలైపోయింది. పోలీసువల్ల న్యాయం జరుగుతుందనే నమ్మకంకానీ, రక్షణ కల్గుతుందనే విశ్వాసంకానీ ప్రజలలో లేకుండాపోయింది. దౌర్జన్యానికి, దురుకుతనానికి పోలీసుది పెట్టిందిపేరు అయింది. అన్యాయాలకు అక్రమాలకు పోలీస్ స్టేషన్లునిలయాలయ్యాయి. అందువల్ల ప్రజలకు పోలీస్‌కుమధ్య పెద్దఅఘాతం ఏర్పడింది.

ఢిల్లీ, గ్వాలియర్ సంఘటనలు పార్లమెంటుదాకా వెళ్ళాయిగనుక, అవి దేశంలో అలజడిని కల్గిస్తున్నాయి; ఆందోళనను రేకెత్తించగల్గుతున్నాయి. కానీ అంతకంటే దారుణమైన, అమానుషమైన సంఘటనలు మన పోలీస్ స్టేషన్లలో నిత్యం ఎన్ని జరుగుతున్నాయో లెక్కలేదు. పోలీస్ స్టేషన్లలో చావులు, చిత్రహింసలు, మానభంగాలు.... ఒకటేమిటి? అక్కడ జరగని అన్యాయాలు లేవనడం అతిశయోక్తి కాదేమో ననిపిస్తుంది. అసలు నిర్బంధితులమీద చెయ్యిచేసుకునే అధికారం పోలీసుకు ఎవరిచ్చారు? ఏ చట్టం యిచ్చింది? కానీ ఇప్పుడు జరుగుతున్నదేమిటి? ఏ నేరంలోనైనా నిందితుడిమీద పోలీసులు దౌర్జన్యం చేయకుండా, అనాగరికంగా వ్యవహరించకుండా వున్నారా? చట్టాన్ని కాపాడవలసిన బాధ్యతగల్గిన పోలీస్ ఏనాడైనా చట్టంమీద గౌరవంతో వ్యవహరిస్తుందా?

ఈ పరిస్థితి మారాలంటే, పోలీస్ వ్యవస్థలో సమూలమైన మార్పులు రావాలి. ప్రస్తుత సామాజిక పరిస్థితులకు అనుగుణ్యమైన పోలీస్ వ్యవస్థను రూపొందించడం జరగాలి.

పోలీస్ వ్యవస్థలో సంస్కరణలు ఎప్పుడో జరగవలసింది. ఇప్పటికైనా ప్రభుత్వం అందుకు పూనుకొని, పోలీస్‌పట్ల ప్రజలు కోల్పోయిన విశ్వాసాన్ని పునరుద్ధరించడం అవసరం. ఈ దేశంలో గ్రుడ్డివాళ్ళమీద చెయ్యి చేసుకునేవాడు మనిషికాదు, పోలీసు- అనే అపప్రథను ఈ దేశంలో పోలీసును మించిన గ్రుడ్డివాళ్ళు లేరనే చెడ్డపేరును, తొలగించవలసిన సమయం ఆసన్నమైంది. ఇది ఎంత త్వరగా జరిగితే దేశానికి అంత మంచిది. ★

# ఆయిల్ అన్వేషణలో ఆంధ్రులకన్యాయం?

ఆదేమి శాపమో, ఆంధ్రులకు, ఆంధ్ర దేశానికి ఉపకరించగల ఏ కార్యక్రమం మొదలుపెట్టినా, దానికి ఆదిలోనే హంసపాదు పడుతున్నది. ఏదో ఒక ఆందోళన చేయనిదే అది తిరిగి మొదలుకావడం అసంభవంగా పరిణమిస్తున్నది.

ఇప్పుడు నర్సాపురం హైలో ఆయిల్ అన్వేషణ విషయమే చూడండి! కృష్ణ, గోదావరి బేసిన్‌లో అపారమైన ఆయిల్ నిక్షేపాలున్నట్లు చెప్తున్నారు. అందుకోసం ఎంతో రాద్ధాంతం, రభస జరిగిన తర్వాత ఇటీవలనే అక్కడ ఆయిల్ అన్వేషణ ప్రారంభించారు. నాలుగైదు నెలల క్రితం ఒక ఆయిల్‌గనికూడా బయటపడింది. ఈ నెలాఖరువరకు డ్రిల్లింగ్ జరిపితే, అక్కడ వాణిజ్యపరంగా ఆయిల్ దొరికేదీ లేనిదీ స్పష్టంగా తేలిపోతుందనికూడా చెప్తారు.

ఇంతలోనే ఇప్పుడు, నర్సాపురం హైలో డ్రిల్లింగ్ జరుపుతున్న నార్వే నౌక అక్కడనుంచి వెళ్ళిపోయిందని పత్రికలు వ్రాస్తున్నాయి. ఏదో సాంకేతికపరమైన ఇబ్బందులువస్తే, వాటిని పరిష్కరించడానికి బదులు; అసలు ఆయిల్ అన్వేషణే నిలిపివేసి వెళ్ళిపోయిందట ఆ నౌక.

ఈమాట నిజమైతేమాత్రం ఇంతకంటే అన్యాయమైన విషయం ఇంకొకటివుండదు. ఆంధ్రులంటే అందరికీ అలుసని, వాళ్ళు నోరుచచ్చినవారని ప్రతీతి. దీన్ని అక్షరసత్యంచేస్తున్నది ఈ సంఘటన.

ఈ ఆయిల్ అన్వేషణ జరిపేందుకు ఏర్పాటు చేయదలచిన ఓ.ఎన్.జి.సి.కార్యాలయాన్ని మద్రాసులో పెట్టాలనే ఆలోచన ఒకటి వచ్చిందట: ఆంధ్రులంటే అలుసు అనడానికి ఇది ఇంకొక ఉదాహరణ. ఐతే ముఖ్యమంత్రి ఈమాటనిజంకాదని తర్వాత చెప్పారనుకోండి!

మనలోకూడా లోపం లేక పోలేదు:

ఓ.ఎన్.జి.సి. నిపుణులకు, శాస్త్రవేత్తలకు సరైన సదుపాయాలు కల్పించలేదనే విమర్శ ఒకటి వస్తున్నది. అది నిజమైతే మాత్రం, సహించరాని విషయం. పనికి మాలిన పర్యటనలకు, దండగమారిన కార్యక్రమాలకు లక్షలు తగులబెట్టే ప్రభుత్వం శాస్త్రవేత్తలను నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరమేకదా!

ఏది ఏమైనా, నర్సాపురంలో వెంటనే ఆయిల్ అన్వేషణ తిరిగి ప్రారంభించడం అవసరం. అందుకు కేంద్రంమీద వత్తిడి తేవాలి. మన నాయకులను నమ్ముకుంటే వారు ఏమీ చేయరు; పత్రికలు, ప్రజలు ఆందోళనచేయనిదే పనిజరగదు.

నెల్లూరు —ఆర్. చంద్రశేఖరసింగ్. ★





చరిత్రలో మహత్తర యుగంగా ప్రపంచ చరిత్రకారులచే శ్లాఘించబడ్డ అశోకసామ్రాజ్యంనాటి వైభవ కళాఖండాన్ని జ్ఞాపకంచేసే

## అశోక హోటల్

( డీలక్స్ )

(ఎయిర్‌కండిషన్డ్) బోర్డింగ్ అండ్ లాడ్జింగ్

ట్రంకురోడ్డు-నెల్లూరు

తే 31-3-80 ది సాయంత్రం 4 గంటలకు ప్రారంభించబడుచున్నది.

దాన వీర శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు అధ్యక్షత వహింతురు.

శ్రీ జి. వెంకయ్యనాయుడు, బి.ఏ బి. యల్.
శ్రీ కె. వి. సుబ్బారెడ్డి, ఎం. ఎల్. ఏ.
శ్రీ ఎన్. శ్రీరామమూర్తి, ఎం ఎల్. సి.
శ్రీ సి. సి. సుబ్బరాయుడు
ముఖ్య అతిథులుగా పాల్గొందురు.

★

ప్రారంభకులు



శ్రీ ఎన్. జనార్దనరెడ్డిగారు
రెవిన్యూశాఖామాత్యులు

తామెల్లరూ ఇదే ఆహ్వానముగా భావించి ప్రారంభోత్సవ కార్యక్రమాలకు విచ్చేయ మనవి.

—— తమ రాక కెదురుచూచు ——

కె. రవీంద్రనాథ్, కె. ఉమామహేశ్వరరావు
టి. రాఘవయ్య.

కె. మాలెకొండయ్య చౌదరి,
ప్రొ॥ నియో విజయా లాడ్జి, మద్రాసు

ఆర్కిటెక్ట్ & ఇంజినీరు: బి. మల్లిఖార్జున్, B. E., M. I. B., రవిచంద్ర కన్సల్టెంట్స్, నెల్లూరు

# జిల్లావార్తలు (1వ పేజి కొరవ)

రోషం ఎక్కువైందని అంటారు. ఇందులోని నిజానిజాలేమిటో మనకు తెలియదుగానీ, మొత్తానికి ఏడేళ్ళుగా సూళ్ళూరుపేట డిగ్రీ కాలేజి 'కోల్డ్ స్టోరేజ్'లో పడిపోయింది.

ఈలోగా చెట్టియార్ గారి వాగ్దానానికి కాంపోషం పట్టినట్లుంది. ఇప్పుడాయన విరాళమివ్వడానికి సిద్ధంగా లేరని అంటున్నారు. మూడు లక్షలిస్తానన్నప్పుడే రాని డిగ్రీకాలేజి, ఇక యిప్పుడు వస్తుందా చస్తుందా అని తేలబలికేవాళ్ళున్నారు. పైగా ఈ విద్యాసంవత్సరంలో కూడా ఆటువంటి ఆలికిడేమీ లేకపోవడంతో ఇక తీరోదకా లేదా అనే అనుమానం కల్గుతోంది.

రెవిన్యూమంత్రి శ్రీ జనార్ధనరెడ్డికి సూళ్ళూరుపేట డిగ్రీకాలేజిమీద ఆసక్తి వుంది, అభిలాషవుంది. ఆయన మంత్రి కాకమునుపే ఈవిషయమై ప్రయత్నం చేశారు. ఇప్పుడుకూడా ఆయనదృష్టిలో సూళ్ళూరుపేట డిగ్రీకాలేజివుంది. ఐతే దానికి స్థానికం ప్రయత్నంకూడా జరగాలి. చెట్టియార్ గారి విరాళం చెయ్యి దాటిపోయేదికాదు. సూళ్ళూరుపేటలో మిల్లున్నంతగా, ఆయన తనవాగ్దానం నెరవేర్చకుండా పోవడమన్నది జరగదనే అనుకుంటాము. సూళ్ళూరుపేటీయులు యీ మూడు నాలుగునెలల వ్యవధిలో కాస్త శ్రద్ధగా పట్టుదలగా ప్రయత్నిస్తే, పైవిద్యాసంవత్సరానికి డిగ్రీకాలేజిని సాధించుకోవడం అసాధ్యమేమీకాదనిపిస్తుంది.

ఐతే అది ఉత్త డిగ్రీ కాగితాలిచ్చే కాలేజిగా వుండాల్నా, లేక బ్రతుకుదెరువు కల్పించే వృత్తివిద్యను గరపే కళాశాలగా వుండాల్నా అన్నది ముందు నిర్ణయించుకోవాలి.

### దువ్వూరు వార్షికోత్సవం

కోవూరు తాలూకా దువ్వూరు జి.పె. హైస్కూలు వార్షికోత్సవం 12 తేదీ జరిగింది. జి. వ కార్యదర్శి శ్రీ వై. వ్యాసకుమార్ అధ్యక్షించారు. బుచ్చికాలేజి ప్రిన్సిపల్ శ్రీ కె. భుజంగరావు, డాక్టర్ కె ఎస్ ప్రసాద్ తదితరులు మాట్లాడారు. టిప్ప హెడ్మాష్టరు శ్రీ ఎస్ వాసుదేవరావు వందనాలు చెల్లించారు.

పనిలోపనిగా ఒక ప్రారంభోత్సవ కార్యక్రమం; స్కూలులో కొత్తగాకట్టిన సభావేదికను వ్యాసకుమార్ గారు ప్రారంభించారు. దీనికి దువ్వూరు వాస్తవ్యులు శ్రీ కొల్లి వెంకటరమణారెడ్డి 3 వేల విరాళం ఇచ్చారట.

### ఆత్మకూరు శిస్తులు- రైతుల ఆందోళన!

ఆత్మకూరు తాలూకా అనంతసాగరం, ఆత్మకూరు ప్రాంతాల్లో శిస్తు వసూళ్ళు మొదలుపెట్టారు. ఈ ప్రాంతాల్లో, మేనెల గాలివాన పంటలన్నింటినీ నాశనంచేసిపోయింది. అనంతసాగరం చెరువుక్రింద ఆయకట్టంతా మొదటికారు దెబ్బతినింది; కోతకొచ్చిన పంట రాలిపోయింది. ఆత్మకూరు చెరువుక్రింద రెండవకారు పంటకు నీళ్లులేనే ముగిసింది. పోయిన డిసెంబరులో ఆత్మకూరు రైతులు, రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డికి ఈ సంగతులన్నీ విన్నవించుకున్నారు. ఆయన శిస్తువసూళ్ళు వాయిదా వేయిస్తానని హామీ ఇచ్చారు.

ఆ హామీ ఏమైపోయిందోగాని, అధికారులు ఇప్పుడు శిస్తుకట్టితీరాలని గొంతుమీద కూర్చుంటున్నారట. ఆ రైతులు లబోదిబోమంటున్నారు, ఎమ్మెల్యే డాక్టర్ సుందరరామిరెడ్డి ఈవిషయంలో చొరవ తీసుకోవడం అవసరం.

### మైపాడు తపాలాబాధలు

నెల్లూరు తాలూకా మైపాడు, ఇందుకూరుపేట వగైరా గ్రామాల్లో యింతకుముందు పోస్టు పొద్దున్నే 8 గంటలకు బట్వాడా అయ్యేదట. మళ్ళీ సాయంత్రం నాలుగుగంటలదాకా జాబులు పోస్టుచేసుకునే వీలుండేదట; ఇప్పుడదిపోయి ఉదయం 9గంటలకు బట్వాడా: తిరిగి మధ్యాహ్నం 2గంటలకే పోస్టు వెళ్ళిపోతున్నదని రాముడుపాలెంనుంచి శ్రీ కె. రామసుబ్బారెడ్డి వ్రాస్తున్నారు.

మైపాడు, ఇందుకూరుపేట సబ్‌పోస్టాఫీసులకు ఇంతకుముందు తపాల తీసుకొనివస్తుండిన బస్సు యిటుమాన్యంవారిందని, అందువల్లనే ఈ ఆలస్యం జరుగుతున్నదని ఆయన అంటున్నారు. పోస్టల్ సూపరింటెండెంట్‌గారు విచారించాలి.

### మహమ్మదాపురం

### బ్యాడ్‌మింటన్

మహమ్మదాపురంలో ఈనెల 8, 9 తేదులలో జిల్లాస్థాయి బాల్ బ్యాడ్‌మింటన్ పోటీలు జరిగాయి. 30 టీములు పాల్గొన్నాయట. మొదటి బహుమతి అభ్యుదయ కళాసమితి, పొదలకూరుకు, రెండవబహుమతి ఫ్రెండ్స్ క్లబ్ వెంకటగిరికి వచ్చింది

### గోవిందరామపురం

### నిలువుదోపిడి

నెల్లూరు తాలూకాకు చెందిన బండేపల్లి మజరాగ్రామం గోవిందరామపురంలో 14 తేది రాత్రి చింతగింజల వెంకటసుబ్బయ్య అనే గ్రామస్తుడి ఇంటిలోకి పదిమంది దొంగలు దూరి నిలువుదోపిడీ చేసిపోయారట.


రాత్రి 2 గంటల ప్రాంతంలో తలుపు తట్టిన శబ్దం వచ్చిందట. ఇంట్లోవాళ్ళు మేలుకొని చూసేటప్పటికి తలుపు పగులకొట్టి కొంతమంది దొంగలు ఇంట్లోకి దూరారట. వెంకటసుబ్బయ్య అరవబోతే కర్రతో బాదారట. ఆయన భార్య మెడలో గొలుసు, ఒక హాట్‌కేసు లాక్కొని వెళ్ళిపోయారట. ఈలోగా సందడికి ప్రక్కింటివాళ్ళు లేచి బయటకువస్తే, వారిని కూడా కర్రలతో కొట్టి, రాళ్ళు విసురుతూ పారిపోయారట.

ఈ గ్రామంలోనే, అదే రాత్రి కంపె పుష్పమ్మ అనే ఒక స్త్రీ ఇంట్లోదూరి ఎనిమిది చీరలు, రేకిమోఖలేరవస్తువులు దోచుకొని పోయారట.

పల్లెల్లో దొంగతనాలింది మరీ విచ్చలవిడిగా వుంది. పోలీసులు గమనిస్తున్నారా?

### పొదలకూరు నిమ్మతోటల రైతు సదస్సు

పొదలకూరులో సిండికేట్ బ్యాంక్‌వారు ఇటీవల నిమ్మతోట రైతుల సదస్సు ఒకటి జరిపారు. నెల్లూరు, సన్నకారు రైతుల సంఘం ప్రాజక్టు ఆఫీసరు సదస్సుకు అధ్యక్షించారు. డాక్టరు ఎస్.ఎన్. రావు, శ్రీ టి. సిద్ధలింగారెడ్డి తదితరులు నిమ్మతోటల పెంపకం గురించి, తెగుళ్ల నివారణ గురించి రైతులకు వివరించారు. సిండికేట్ బ్యాంకు ఫీల్డు ఆఫీసరు శ్రీ టి. సుధాకరరావు మాట్లాడారు. లోకల్‌బ్యాంకు మేనేజరు శ్రీ సి.ఎన్. భగవాన్ స్వాగతం చివర్న శ్రీ వి వి. రమణయ్య వందనాలు చెప్పారు. *



టెలిరాడ్ సింఫనీ డీలక్స్

అపేక్షాతీతమైన మీ మెప్పులు గన్న టి వి

ఔను మరి. ఈనాడు దృఢనిశ్చయంగా గర్వాతిశయంగా ప్రకటించుకోగలుగుతున్నారు. సర్వ ఆశా తీతంగా పరినర సీమా ప్రదేశాలను చేరుకోగలిగింది. క్రింది మారుమూల ప్రదేశాలను టెలిరాడ్ చేరుకోగలదు. ఉదాహరణకు తిరుపతి వాస్తవ్యులు శ్రీ దశరథరామిరెడ్డి గారిని అడగండి. కేవలం ఐదు ఎలిమెంటు ఆంటెనాలతో టెలిరాడ్ ఆయనకు ఎంతో వేడుకను ఎంతో ఆనందాన్ని కలిగిస్తూందంటున్నారు. బూస్టర్ అవసరం

లేనేలేదు. నైవేలీ వాస్తవ్యులు శ్రీ నరసింహన్ గారూ అదే అంటారు. పదకొండే పదకొండు ఎలిమెంట్ ఆంటెనాలతో వీరి టెలిరాడ్ అమోఘంగా పనిచేస్తుందంటున్నారు. వివిధ ప్రదేశాలనుంచి అనేక ఉదాహరణలు చెప్ప కోవచ్చు. ఈ దిగ్విజయానికి ముఖ్యకారణము టెలిరాడ్‌లో ప్రతి విడిభాగంలో ప్రతి బింబించే విశిష్టతయే, మంచి అనుభవము సేవాపరత వల్లనే ఇది సాధ్యము. విస్తృతంగా ఆవరించు కొని మాడీలర్లు ఉన్నారు. ఎప్పటికప్పుడే ఎక్కడికక్కడే మీ టెలిరాడ్ లోటు పాట్లను సరిజేస్తారు.




అసోసియేటెడ్ మార్కెటింగ్ ఏజెన్సీస్

93, అణ్ణా శాలై, మద్రాసు 600 002

ఫోను: 88794/88795 గ్రాములు: VIJELEC

TELERAD First for picture clarity and sound quality.

Chaitra AMA 3704 TE

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (AP)